
Cover Page

International Journal of Multidisciplinary Educational Research
ISSN:2277-7881(Print); Impact Factor :10.16(2026); IC Value:5.16; ISI Value:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:10(1), October 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

ప్రాచీన తెలుగు కవుల కలలు- ఇష్ట దేవతా వర్ణనలు

Dr. తన్నీరు నాయబ్ రసూల్
తెలుగు అధ్యాపకుడు
ప్రభుత్వ డిగ్రీ కళాశాల, వి.మాడుగుల
అనకాపల్లి జిల్లా

వ్యాస సారాంశం:

ప్రాచీన తెలుగు సాహిత్యం చాలా విస్తృతమైంది. భారత, రామాయణ అనువాదాలు, కావ్యాలు, ప్రబంధాలు మొదలైనవి అసంఖ్యాంగా ఉన్నాయి. వీటిని రాసిన కవులు తాము స్వయంగా రాయలేదని, కలలో దేవుడు కన్పించి, తనకోసం లేదా తన గొప్పతనాన్ని తెలిజేయడం కోసం కావ్య నిర్మాణం చేయాలని ప్రేరేపించడం వల్లే కావ్య నిర్మాణం చేశామని తమ కావ్యాలలో చెప్పుకున్నారు. ఆ సందర్భంలో తమ ఇష్ట దేవతలను కరువుతీరా వర్ణించారు. శైవ సంబంధ రచనలైతే శివుడిని. వైష్ణవ సంబంధమైన రచనలైతే విష్ణువును వర్ణించడం మనకు కన్పిస్తుంది. ఇతిహాసాలలోనూ, సంస్కృత కావ్య, నాటకాలలోనూ స్వప్న వృత్తాంతాల సందర్భాలు మనకు కన్పిస్తాయి. కవి కలలో దేవుడు కన్పించి కావ్యాన్ని రాయమనడం వెనుక ఉన్న మనోవైజ్ఞానికతను, కలలో కన్పించిన దేవుడిని వర్ణించిన వైనాన్ని తెలుసుకోవడం ఎంతైనా ఆవశ్యకం. కవికి, కలకు ఉన్న సంబంధాన్ని మనోవైజ్ఞానిక దృష్టితో విశ్లేషించడంతో పాటు కలలకు సంబంధించిన కావ్య ప్రస్తావనలు పేర్కొనడం, ఎంపిక చేసిన కవుల ఇష్ట దేవతా వర్ణనలను కవితా దృష్టితో విశ్లేషించి కవుల వర్ణ రచనా చమత్కృతిని తెలియజేయడమే ఈ వ్యాస ప్రధాన ఉద్దేశం.

ముఖ్యమైన పదాలు

ప్రాచీన తెలుగు సాహిత్యం, కవుల కలలు, స్వప్న వృత్తాంతాలు, ఇష్ట దేవతా వర్ణనలు, మనోవైజ్ఞానిక విశ్లేషణ, రచనా చమత్కృతి.

పరిచయం

మనిషికున్న మహా గూఢశక్తి కలగనడం. మనిషితోపాటు ఇతర సకశేరుకాలకు కల కనే శక్తీ ఉన్నా, మనిషి కలే మహా నాగరికతలను, అద్భుత సాంకేతిక విజ్ఞానాన్ని ఆవిష్కరించడానికి కారణమైంది. మనిషి కళలు కనకపోతే మతం లేదు,మనుగడ లేదు, కవిత్వం లేదు, కావ్యం లేదు, అత్యంతమౌలికమైన సృజనాత్మక ప్రక్రియలు లేవు. నాగరికతా నడవడికలు లేవు. క్రమబద్ధమైన, విలువలతో కూడిన ఆధునిక మానవ విజ్ఞానం, జీవన విధానం కూడా ఉండవు. అనటోల్ ఫ్రాన్స్ వాస్తవం కంటే స్వప్నం గొప్పదని నా పరమ విశ్వాసమని అంటాడు.(కలలకు అర్థం చెప్పడం ఎలా? పుట-1)

మానవుడు తాను పుట్టిన దగ్గర నుండి కలలు కనడం చేస్తున్నాడు. అనేక నాగరికతలకు చెందిన విభిన్న మానవులు అత్యంత అద్భుతమైన కలలను కన్నారు. నేటికి మనం కూడా కలలను, వాటి ప్రభావాన్ని అనుభవిస్తూనే ఉన్నాం. నాగరికత లేని సమయంలో నివసించిన మానవుడు కూడా కలలను కన్నాడు.ఆ కలలకు సంబంధించిన విజ్ఞానాన్ని, భయాన్ని, రకరకాలైన అభిప్రాయాలను, ఆలోచనలను ఏర్పాటు చేసుకున్నాడు.ఆధునిక మానవుడు కూడా కలలకు సంబంధించిన వైజ్ఞానికతను, మూఢనమ్మకాలను, భయాలను, అనుమానాలను అభివృద్ధి చేసుకున్నాడు. ఇంకా

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:10(1), October 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

చేసుకుంటూనే ఉన్నాడు. ముఖ్యంగా 19 -20 శతాబ్దాలలో ఈ కలలపై శాస్త్రీయమైన పరిశోధనలు చేసి, వాటి మనోవైజ్ఞానికతను లోకానికి అందించిన మాహామేధావి, దార్శనికుడు సిగ్మండ్ ఫ్రాయిడ్. ఆయన "Interpretation of Dreams" అనే గ్రంథాన్ని రాసి మానవాళికి అందించాడు. అప్పటిదాకా కలలపై ఉన్న చెడు అభిప్రాయాలను, కు వ్యాఖ్యానాలను ఆధునిక మనోవైజ్ఞానికత ఆధారంగా విశ్లేషించి, వాటి వెనుక ఉన్న మానవుని తీరని కోరికల సంబంధాన్ని ఆవిష్కరించాడు. ఆ తర్వాతా కలలపై చాలా పరిశోధనలు వచ్చాయి. న్యూరోసైన్స్ సంబంధమైన పరిశోధనలు కూడా కలలపై అనేకం జరిగాయి. వీటి ప్రకారం కలలు భ్రమలు కావు. అవి జ్ఞాపకాల పునః సమీక్షకు, భావోద్వేగాల సమతుల్యతకు మరియు సృజనాత్మక సమస్యల పరిష్కారానికి తోడ్పడే కీలకమైన మెదడు పనితీరుగా గుర్తించడం జరిగింది. ఫ్రాయిడ్ , అనేకమంది పరిశోధనల వల్ల కలలు అనేవి మానవ అంతర్లీన మనస్తత్వాన్ని, నరాల జీవక్రియలను అర్థం చేసుకోవడానికి ఉపయోగపడే ఒక ముఖ్యసాధనం.

పూర్వ పరిశోధనలు:

ప్రాచీన తెలుగు కవుల కలలపై (అవతారికా స్వప్నాలు) తెలుగు విశ్వవిద్యాలయాల పరిశోధనా రంగంలో ఎంతో లోతైన పరిశోధనలు జరిగాయి, ఇవి శోధగంగ (Shodhganga) మరియు ప్రముఖ అకడమిక్ జర్నల్స్ లో అధికారికంగా ప్రస్తావించబడ్డాయి. ఈ అంశంపై వచ్చిన అత్యంత ప్రామాణికమైన పరిశోధనా థీసిస్‌లలో "తెలుగు సాహిత్యంలో స్వప్న వృత్తాంతాలు - ఒక పరిశీలన" (శిష్టా కళ్యాణి) మరియు "తెలుగు ప్రబంధాలలో అవతారికా స్వప్నాలు — ఒక సాంస్కృతిక సాహిత్య అధ్యయనం" (పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం) అత్యంత ముఖ్యమైనవి. వీటితో పాటు, మనోవైజ్ఞానిక విశ్లేషణను జోడిస్తూ శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ద్వారా సమర్పించబడిన "తెలుగు కావ్య నాటకాల్లో స్వప్న శిల్పం — మనోవైజ్ఞానిక పరిశీలన" మరియు జానపద నమ్మకాలను వెలికితీస్తూ ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి వచ్చిన "తెలుగు జానపద విజ్ఞానంలో శకునాలు మరియు స్వప్న ఫలాలు" వంటి పరిశోధనలు ఈ ప్రక్రియకు మరింత అంతర్జాతీయ వైజ్ఞానిక గుర్తింపును తెచ్చాయి.

ఆంగ్ల (పాశ్చాత్య) సాహిత్యంలో కలల ప్రాధాన్యతపై ఎంతో విశిష్టమైన సాహిత్య పరిశోధనలు జరిగాయి, ఇవి అంతర్జాతీయ అకడమిక్ వేదికలపై ప్రామాణిక గ్రంథాలుగా నిలిచాయి. మధ్యయుగ కవిత్వంలోని కలల శిల్పాన్ని అన్వేషిస్తూ ఎ.సి. స్పియరింగ్ రాసిన Medieval Dream-Poetry (1976) [A.C. Spearing] మరియు జెఫ్రీ చానెల్స్ రచనలపై జే. స్టెఫెన్ రస్సెల్ అందించిన The English Dream Vision: Anatomy of a Form (1988) [J.S. Russell] ఈ ప్రక్రియలో అత్యంత మైలురాళ్ళు. రోమాంటిక్ యుగ కవుల కలలపై జెన్నిఫర్ ఫోర్డ్ రచించిన Romanticism, Dreams and the Medical Imagination (1998) [Jennifer Ford] మరియు డగ్లస్ బి. విల్సన్ రాసిన The Romantic Dream: Wordsworth and the Poetics of the Unconscious (1993) [Douglas B. Wilson] వంటి పరిశోధనలు, కవుల సృజనాత్మకతకు మరియు అచేతన మనస్సుకు ఉన్న లంకెను నిరూపించాయి.

కలలు –నిర్వచనాలు:

కలలు మనిషి మెలకువగా ఉన్నప్పుడు రావు. మనిషి నిద్రలో అనుభవించే ఒక మానసిక ప్రక్రియ. సైకాలజీ, ఫిలాసఫీలలో కలల అధ్యయనాన్ని ఒనీరాలజీ (Oneirology) అంటారు. కలలు అంటే ఏమిటి? వాటి స్వభావాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? అన్న విషయాలపై ప్రాచ్య, పాశ్చాత్యులు అనేక నిర్వచనాలను ఇచ్చారు. భారతీయులు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:10(1), October 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

తమ ప్రాచీన గ్రంథాలలో కలలను ప్రస్తావించారు. కల అంటే ఏమిటో నిర్వచించారు.మాండూక్య ఉపనిషద్ లో కలను/స్వప్నాన్ని ఈ విధంగా చెప్పారు. “మానవ చైతన్యంలో రెండవస్థితి స్వప్న స్థానం. ఈ స్థితిలో ఉన్న మనస్సును తైజస అంటారు.కల అంతః ప్రజ్ఞ (స్వప్నస్థానోఽంతఃప్రజ్ఞః సప్తాంగ ఏకోనవింశతిముఖః ప్రవివిక్తభుక్ తైజసో ద్వితీయః పాదః॥ 4 ॥). బృహదారణ్యకోపనిషద్ లో కలను ఇలా నిర్వచించారు.స్వప్నావస్థ అనేది జాగ్రత్ (మేల్కొన్న స్థితి) మరియు సుషుప్తి (గాఢనిద్ర) మధ్య ఉండే సంధి స్థానం.(స్వప్నేన శారీరమభిప్రహత్యాసుప్తః సుప్తాన్ అభిచాకశీతి |శుక్రమాదాయ పునరేతి స్థానం హిరణ్మయః పురుష ఏకహంసః బృహదారణ్యకోపనిషత్ - 4.3.11). చరక సంహితలో కలల గురించి నిర్వచించలేదుకాని, కళలు ఎందుకు వస్తాయో ఇలా చెప్పారు.శారీరక దోషాలు మరియు మనస్సులలోని రజో, తమో గుణాలు సమతుల్యత కోల్పోయినప్పుడు కలలు వస్తాయి (యదా తు మనసి క్లాంతే కర్మాత్మానః క్లమాన్వితాః |విషయేభ్యో నివర్తంతే తదా స్వపితి మానవః (చరక సంహిత - సూత్రస్థానము, 21.35)

పాశ్చాత్యులు కలలను మనోవిజ్ఞానిక దృష్టితో, శాస్త్రీయంగా విశ్లేషించి ఖచ్చితమైన నిర్వచనాలను ఇవ్వడానికి ప్రయత్నం చేశారు. అలాంటి వారిలో ముఖ్యుడు సిగ్మండ్ ఫ్రాయిడ్. ఈయన కలలు గురించి రాసిన “Interpretation of Dreams”(1900) లో కలను ఈ విధంగా నిర్వచించారు. “కలలు అనేవి అణిచివేయబడిన అపస్మారక కోరికల నేరవేర్పులు("Dreams are the disguised fulfillment of repressed wishes.)".ఈ నిర్వచనం ప్రకారం ప్రతి మనిషి లోపల ఉండే ఇగో (ego) నిద్రపోయినప్పుడు బలహీనపడుతుంది, కాని పూర్తిగా నిద్రపోదు. అందుకే అపస్మారక కోరికలు నేరుగా కాకుండా ప్రతీకల రూపంలో కలలుగా వస్తాయి. ఫ్రాయిడ్ తర్వాతా విశ్లేషణాత్మక మనస్తత్వ శాస్త్రాన్ని ప్రతిపాదించిన కార్ల్ యూంగ్ తన "ది స్ట్రక్చర్ అండ్ డైనమిక్స్ ఆఫ్ ది సైకీ" (The Structure and Dynamics of the Psyche) అనే గ్రంథంలో కలను ఇలా నిర్వచించాడు. కలలు అనేవి మనస్సు యొక్క సంకల్పంతో (మన ప్రమేయం లేకుండా) సంబంధం లేకుండా, ఉపచేతన మనస్సు నుండి నిష్పక్షపాతంగా, సహజ సిద్ధంగా ఉద్భవించే ఉత్పత్తులు. యూంగ్ ప్రకారం కలలు మనిషి మానసిక సమతుల్యతను కాపాడటానికి వస్తాయి. కలలు మానవాళికి సంబంధించిన పురాతన నమూనాలను కాపాడటానికి వస్తాయి. యాక్టివేషన్ సింథసిస్ సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన హబ్సన్ &మెకార్లీ లు తమ పరిశోధనా పత్రం 'The Brain as a Dream State Generator: An Activation-Synthesis Hypothesis of the Dream Process"లో కలను ఇలా నిర్వచించారు. "కలలు అనేవి నిద్రపోయే సమయంలో మెదడులో ఉత్పన్నమయ్యే యాదృచ్ఛిక నరాల సంకేతాలను (Random neural signals) అర్థం చేసుకోవడానికి మన మెదడు చేసే ప్రయత్నం."("Dreams are the brain's attempt to make sense of random neural activity occurring during sleep.)". ఈ నిర్వచనం ప్రకారం కలలకు ఎలాంటి అర్థాలు ఉండవు.

సృజనకారుల స్వప్నాలు- ఫ్రాయిడ్, యూంగ్ అభిప్రాయాలు :

ఆధునిక మనోవిజ్ఞానం ప్రాచ్య, పాశ్చాత్యుల దృక్పథాల కలయిక ద్వారా కలలను మానసిక ఆరోగ్యానికి, సృజనాత్మకతకు అవసరమైన ప్రక్రియగా గుర్తిస్తోంది. మరీ ముఖ్యంగా సృజనకారుల కలలు మరింత సృజనాత్మకతకు దారితీస్తున్నవి. ఇతర మానవుల కలల కంటే సృజనకారుల కలలు అత్యున్నత సాహిత్య ప్రక్రియలను, సామాజిక ప్రయోజన కార్యాలను, సాంకేతిక సామర్థ్యాలను ఆవిష్కరిస్తారు. సృజనకారుల్లో కవులు, రచయితలు అతిముఖ్యులు. వీరు తమ కలల ద్వారా అద్భుతమైన ఊహా శక్తితో కొత్త ప్రపంచాన్ని నిర్మిస్తారు. కొత్త

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:10(1), October 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

రచనా లోకాన్ని సృష్టిస్తారు.ఈ కవుల కలల గురించి ఆదునిక మనోవిజ్ఞాన శాస్త్రం అనేక విశ్లేషణలు చేసింది. అలాంటి వారిలో సిగ్మండ్ ఫ్రాయిడ్, కార్ల్ యూంగ్ ముఖ్యులు. కవుల కలల గురించి వారిద్దరి అభిప్రాయాలను పరిశీలిద్దాం.

- సిగ్మండ్ ఫ్రాయిడ్ కవుల కలలు, వారి పగటి కలలు మరియు సృజనాత్మకత పై అత్యంత మౌలికమైన వ్యాసాన్ని రాశారు. అది Creative Writers and Day Dreaming (1908). ఈ వ్యాసం ఆధారంగా కవుల సృజనాత్మక ప్రక్రియ వెనుక ఉన్న మనోవైజ్ఞానిక కారణాలను మనం తెలుసుకోవచ్చు. ఈ ఎంపికలను ఫ్రాయిడ్ ప్రామాణిక రచనల సంకలనం The Standard Edition of the Complete Psychological Works of Sigmund Freud, Volume IX ఆధారంగా ఇవ్వబడ్డాయి. ఈ వ్యాసంలో ఫ్రాయిడ్ నాలుగు అంశాలను ప్రధానంగా పేర్కొన్నాడు.
మొదటిది "కవి చేసే పని చిన్నపిల్లవాడు ఆడే ఆటతో సమానమని" ఆయన అంటాడు. (పుట సంఖ్య:143-144)) రెండవ అంశం "అణిచివేయబడిన కోరికల నెరవేర్పు"గా ఫ్రాయిడ్ అభివర్ణిస్తాడు. పుట సంఖ్య: 146) మూడవది "కలలో కాలాల మేళవింపు:గా పేర్కొన్నాడు. కవిత్వం అనేది ఈ మూడు కాలాల సమ్మేళనం (పుట సంఖ్య: 147-148). నాల్గవ అభిప్రాయం "ఆర్స పోయెటికా - కవిత్వ రహస్యం". ఫ్రాయిడ్ అభిప్రాయం ప్రకారం కవి తనకున్న ప్రత్యేక కళాత్మక నైపుణ్యం ద్వారా (Aesthetic technique) తన అణచివేయబడిన రహస్య కోరికలకు ఉన్న అశ్లీలతను లేదా స్వార్థాన్ని తొలగిస్తాడు. దానిని అందమైన శబ్దాలు, ప్రతీకలతో మార్చి ఒక కావ్యంలా అందిస్తాడు (పుట సంఖ్య: 153).ఫ్రాయిడ్ ప్రధానంగా పేర్కొన్న అణిచివేయబడిన కోరికల నెరవేర్పు ఆధారంగానే కవులు తమ సృజనాత్మకతను ఆవిష్కరిస్తారు. అయితే యూంగ్ ఈ సిద్ధాంతాన్ని వ్యతిరేకించాడు.

యూంగ్ అభిప్రాయాలు:

కవుల కలలు, వారి ఊహాశక్తి మరియు సృజనాత్మకత (Creativity) పై ప్రసిద్ధ మనోవిశ్లేషకుడు కార్ల్ గుస్తావ్ యూంగ్ (C. G. Jung) ఫ్రాయిడ్ సిద్ధాంతాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తూ తనదైన శైలిలో సరికొత్త విశ్లేషణను అందించారు. కవుల సృజనాత్మకతను వివరించడానికి యూంగ్ రాసిన అత్యంత ప్రాధాన్యత కలిగిన రెండు వ్యాసాలు: "ఆన్ ది రిలేషన్ ఆఫ్ అనలిటికల్ సైకాలజీ టు పొయెట్రీ" (1922) మరియు "సైకాలజీ అండ్ లిటరేచర్" (1930). యూంగ్ సిద్ధాంతాల ప్రామాణిక ప్రచురణ గ్రంథమైన "ది కలెక్టెడ్ వర్క్స్ ఆఫ్ సి.జి. యూంగ్, వాల్యూమ్ 15: ది స్పిరిట్ ఇన్ మ్యాన్, ఆర్ట్, అండ్ లిటరేచర్" (The Collected Works of C.G. Jung, Vol. 15) ఆధారంగా ఆయన అభిప్రాయాలను క్రింద వివరంగా చూడవచ్చు.

యూంగ్ అభిప్రాయం ప్రకారం "కవిత్వం రుగ్మత కాదు". ఫ్రాయిడ్ కవుల కలలను, సృజనాత్మకతను వారి వ్యక్తిగత మానసిక రుగ్మత (Neurosis) లేదా అణచివేయబడిన లైంగిక కోరికల ఫలితంగా చూశారు. యూంగ్ దీనిని తీవ్రంగా ఖండించారు.

కవిత్వం లేదా కళ అనేది ఒక మానసిక వ్యాధి కాదు (Collected Works, Vol. 15, పుట సంఖ్య: 67-68). యూంగ్ సిద్ధాంతాలలో అతిముఖ్యమైనది సమష్టి అచేతన మనస్సు మరియు ఆద్యరూపాలు (Collective Unconscious & Archetypes). దీని ప్రకారం కవుల కలల్లో మరియు వారి రచనల్లో సార్వత్రికమైన చిహ్నాలు లేదా పురాతన పురాణ రూపాలు (ఆద్యరూపాలు / Archetypes) కనిపిస్తాయి. కవి తీవ్రమైన సృజనాత్మక స్థితిలో ఉన్నప్పుడు, అతని చేతన

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:10(1), October 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

(Conscious Mind) పక్కకు తప్పుకుని, మానవాళి అంతటా విస్తరించి ఉన్న సమష్టి అచేతన మనస్సు (Collective Unconscious) తెరుచుకుంటుంది. అందులోని ప్రాచీన రూపాలే కవుల కలలలో దైవిక శక్తులుగా, దేవతలుగా సాక్షాత్కరిస్తాయి (Collected Works, Vol. 15, పుట సంఖ్య: 82). కవుల కలల్లో దేవుళ్ళు కనిపించి కావ్యాన్ని రాయమని ఆదేశించడాన్ని (ఉదాహరణకు పోతనకు రాముడు, రాయలవారికి ఆంధ్రమహావిష్ణువు కలలో కనిపించడం) వివరించడానికి యూంగ్ ప్రవేశపెట్టిన సిద్ధాంతమే "విజనరీ మోడ్" (Visionary Mode) లేదా దైవాదేశాల వెనుక అసలు రహస్యం (Collected Works, Vol. 15, పుట సంఖ్య: 89-90).

కార్ల్ యూంగ్ సిద్ధాంతం ప్రకారం, మన ప్రాచీన తెలుగు కవుల కలలలో దేవుడు కనిపించడం అనేది భ్రమ కాదు, అలాగే ఫ్రాయిడ్ చెప్పినట్లు కేవలం ఏదో అణచివేసిన రహస్య కోరికల ముసుగు అంతకన్నా కాదు. అది కవి యొక్క మేధస్సు, విశ్వమానవ సంస్కృతికి ప్రతీక అయిన 'సమష్టి అచేతన మనస్సు' లోని దైవత్వ ఆర్కిటైప్ (Divine Archetype) తో అనుసంధానమైన అత్యున్నత సృజనాత్మక పరాకాష్ఠ.

సాహిత్యంలో స్వప్న వృత్తాంతాలు:

ప్రపంచంలోని అన్నియా దేశాల ప్రథమ రచనల్లో కలల ప్రస్తావనలు ఉన్నాయి. బాబోలోనియా, గ్రీసు, భారతదేశాలలోని నాగరికతలు కలలను గురించి ప్రస్తావించాయి. బాబిలోనియన్ల దృష్టిలో కలలకు మూలం దయ్యం, రాక్షసులైతే, ఈజిప్టు వాసులకు దేవుడు కారణం, గ్రీక్లకు కూడా తమకు కలలో వచ్చిన ఆకారాలను దేవిడిలా లేదా దయ్యాలుగా పరిగణించేవారు.(కలలకు అర్థం చెప్పడమెలా? పుట-6). భారతీయుల తొలి సాహిత్యంగా చెప్పబడుతున్న వేదాల్లో కూడా కలల ప్రస్తావనలు ఉన్నాయి. ఋగ్వేదం 8వ మండలం 47వ సూక్తం, 15వ మంత్రంలో దుస్వప్నాన్ని రాక్షసునిగా, కామరూపునిగా అభివర్ణించింది, అథర్వణ వేదం 16వ కాండ, 46వ సూక్తం, 1వ మంత్రంలో స్వప్నాన్ని దేవతాగర్భ, అమృత గర్భ, దేవపత్నీ గర్భ గా పేర్కొనడం కన్పిస్తున్నది. మాండుక్య ఉపనిషద్ మానవ మనస్సుకు ఉన్న నాలుగు స్థితుల్లో స్వప్నస్థితి(కలలస్థితి) ఒకటని పేర్కొంది. పతంజలి తన యోగసూత్రాలలో మనస్సును స్థిరపరచడానికి, ప్రశాంతతను సాధించడానికి కలల్లో వచ్చే జ్ఞానాన్ని, అనుభవాలను ఒక సాధనంగా ఉపయోగించవచ్చన్నాడు. చరకుడు తన చరకసంహిత 5వ అధ్యాయంలో స్వప్నం వచ్చిన యామాన్ని బట్టి ఫలం ఎంతకాలంలో సంభవించేది చెప్పవచ్చని పేర్కొన్నాడు.

అలాగే సంస్కృత సాహిత్యంలోనూ కలల ఇతివృత్తాలను అద్భుత శిల్పంగా వాడటం జరిగింది. భాసుని స్వప్నవాసవదత్తం ప్రసిద్ధమైంది. ఈ నాటకంలోని 5వఅంకాన్ని స్వప్నాంకంగా పేర్కొంటారు. అలాగే కాళిదాసు అభిజ్ఞానశాకుంతలం, మేఘదూతంలలో కలల ప్రస్తావన ఉంది. మేఘదూతంలో యక్షుడు కలలోనైనా తన భార్యను కలుసుకోవాలని అనుకోవడం, కలలో ఆమె కన్పించగానే ఆనందంతో కన్నీళ్లు రావడం వల్ల కళ్ళు మసకబారి మళ్ళీ కల చెదిరిపోయిందని దుఖిస్తాడు. కాదంబరిలో రాజు తారా పీడుని భార్య విలాసవతికి అద్భుతమైన కల వస్తుంది. ఆ కలలో ఆమె నిద్రిస్తుండగా ఆకాశం నుండి పున్నమి చంద్రుడు వచ్చి ఆమె నోట్లోకి ప్రవేశించినట్లు అనుభూతి చెందుతుంది.ఇతిహాసాలైన రామాయణ్, మహాభారతాల్లో కూడా కలల ప్రస్తావనలు ఉన్నాయి. రామాయణంలో త్రిజట స్వప్న వృత్తాంతం, భారతంలో భీశం, ఉద్యోగ పర్వాలలో ఉన్న గాంధారి, కర్ణుని కలలను మనం చూడవచ్చు. ఈ విధంగా అనేక సందర్భాలలో కలల ప్రస్తావనలను కవులు పేర్కొనారు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:10(1), October 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

ప్రాచీన తెలుగు కవులు- ఇష్ట దేవతా వర్ణనలు :

యుూంగ్ అభిప్రాయం ప్రకారం కవుల కలల్లో దేవుడు కన్పించి కావ్యాలను రాసి ,అంకితం ఇవ్వడమనేది భ్రమ కాదు. అది ఒక శక్తివంతమైన ఆద్యకోణం. కవి తీవ్రమైన సృజనాత్మక మథనంలో ఉన్నప్పుడు అతని అచేత మనస్సు ఒక దైవ రూపాన్ని ప్రత్యక్షం చేస్తుంది. ఆదైవం ద్వారా కావ్య ప్రేరణ పొందుతాడు.తెలుగు కవులు అనేక అమంది ఈ లాంటి విధానాన్ని పాటించి కావ్య, ప్రబంధ నిర్మాణం చేశారు. తద్వారా అద్భుతమైన కావ్య కల్పనాశక్తి స్వేచ్ఛగా రెక్కలుతొడిగి మనముందు ఆవిష్కృతమైంది. కవులు సహజంగానే దైవ భక్తులు. తమ సొంత సృజనాత్మక శక్తి ఉన్నా, తమ ఆరాధ్య దైవాలే తమచేత కావ్య నిర్మాణ కార్యక్రమాన్ని చేయిస్తున్నారనే భావనను వ్యక్తం చేసినట్లు మనం భావించవచ్చు. తద్వారా కావ్య నిర్మాణానికి దైవ కార్యమనే గౌరవాన్ని తీసుకొచ్చారు. తిక్కన కాలం నుండి ఈ పద్ధతి ఒక సాంప్రదాయంగా, రచనాశైలీ విధానంగా ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. తిక్కన నుండి మొదలైన ఈ పద్ధతిలో కవులు తమ ఇష్ట దైవాలను అద్భుతమైన వర్ణనా సామర్ధ్యంతో వర్ణించిన విధానాన్ని ఇక్కడ చూద్దాం.

తిక్కన తన ఆంధ్ర మహాభారతం విరాటపర్వంలో తన కలలో కనిపించిన హరిహరనాధుడిని వర్ణించాడు. అప్పటి శైవ, వైష్ణవ మతాల మధ్య జరుగుతున్న ఆధిపత్యాన్ని కాదని, హరిహరనాధ తత్వాన్ని ప్రతిపాదించి, వర్ణించాడు.

సీ. కరుణారసము వొంగి తొరగెడు చాడ్పున శశిరేఖ నమృతంబు జాలువాఱ
 హరినీలపాత్రిక సురభి చందన మున్న గతి నాభి ధవళ పంకజము మెఱయ
 గుఱియైన చెలువున నెరిసిన లోకర క్షణమన గరళంబు చాయదోప
 ప్రథమాద్రి దోతెంచు భాను బింబము నానురమ్మున గౌస్తుభ రత్న మొప్ప

తే.సురనదియును గాళిందియు బెరసినట్లు కాంతి పూరంబు శోభిల్ల శాంతమూర్తి
 నా మనంబు నానంద మగ్నముగజేయ నెలమి సన్నిధి నేసె సర్వేశ్వరుండు. (ఆంధ్ర మహాభారతం విరాటపర్వం-12)

ఈ పద్యంలో తిక్కనగారి పరమార్ధమైన "హరిహరాద్వైతం" అత్యున్నత స్థాయి కవిత్వంగా రూపుదిద్దుకుంది. పద్యంలోని ప్రతి విశేషణం శివునికి మరియు విష్ణువుకు ఇద్దరికీ ఆపాదిస్తూ, వారిద్దరూ ఒక్కరే అని నిరూపిస్తున్నది. శివ లక్షణాలుగా శిరస్సుపై శశిరేఖ (చంద్రవంక) ఉండడం, కంఠంలో గరళం (హాలాహలం) ఉండడం, గంగానది (సురనది) తలపై ఉండడం. విష్ణు లక్షణాలుగా నాభి యందు ధవళపంకజం , వక్షస్థలంలో కౌస్తుభమణి ఉండడం, యమునా నది (కాళింది) వంటి నల్లని మేని ఛాయ కలిగి ఉండడం. ఈ విధంగా పరస్పర విరుద్ధమైన నలుపు-తెలుపు రంగులను, శైవ-వైష్ణవ రూపాలను ఒకే మూర్తిలో సమన్వయపరిచి చూపడం తిక్కనగారి శిల్ప చాతుర్యం. ఈ పద్యంలో తిక్కన వాడిన ఉపమానాలు, భావ చిత్రాలు అత్యంత హృద్యంగా ఉన్నాయి."హరినీలపాత్రిక సురభి చందనమున్న గతి","ప్రథమాద్రి దోతెంచు భాను బింబము", "సురనదియును గాళిందియు బెరసినట్లు", అని ఉపమాలంకారాలతో వర్ణించడం అందుకు నిదర్శనం. పద్యం ఎత్తుగడే కరుణా రసంతో మొదలైంది, చివర్లో “శాంతమూర్తి నా మనంబు నానంద మగ్నముగజేయ” అని చెప్పడంలో కవి పలికించిన మత శాంతిసామరస్యాన్ని మనం చూడవచ్చు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:10(1), October 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

పోతన కూడా తనకలలో కన్పించిన దేవుడిని వర్ణించిన వారిలో ముఖ్యుడు. తాను ఆద్రీకరిస్తున్న భాగవతాన్ని రాముడు కలలోకి వచ్చి తనకు అంకితం ఇవ్వడానికి భాగవతాన్ని రాయమన్నాడని చెప్పుకున్నాడు. కలో కన్పించిన రాముడిని ఇలా వర్ణించాడు.

మెరుగు చెంగట నున్న మేఘంబు కైవడి ఉవిద చెంగట నుండ నొప్పువాడు
చంద్ర మండల సుధారసంబు పోలిక ముఖమున చిరునవ్వు మొలచువాడు
వల్లీయుత తమాల వసుమతీజము భంగి బలు విల్లు మూపున పరగువాడు
నీల నగాగ్ర సన్నిహిత భానుని భంగి ఘన కిరీటము తల గలుగువాడు

పుండరీక యుగము బోలు కన్నుల వాడు వెడద యురము వాడు విపుల భద్ర
మూర్తి వాడు రాజముఖ్యు డొక్కరుడు నా కన్నుగవకు నెదుర కానబడియె .(ఆంధ్ర మహాభాగవతం.ప్రథమ స్కందం-16)

పోతన భగవంతుని రూపాన్ని కేవలం వర్ణించడమే కాకుండా, ఆకాశంలో ఉన్న వాటికి, భూమి మీద ఉన్న వాటికి పోలిక పెడుతూ పాఠకుల కళ్లముందు ఒక అద్భుతమైన దృశ్యాన్ని ఆవిష్కరించారు. మెరుపు తీగ పక్కన ఉన్న నల్లని మేఘంలాగా, సీతాదేవి పక్కన ఉన్న నీలమేఘ శ్యాముడైన శ్రీరాముడు ప్రకాశిస్తున్నాడని చెప్పడం ద్వారా దంపతుల అన్యోన్యతను కవి చిత్రించారు. చంద్రమండలం నుండి అమృతం జాలువారినట్లు స్వామి ముఖంలో చిరునవ్వు చిందిస్తోందని, తీగ అల్లుకున్న తమాల వృక్షంలాగా భుజాన కోదండం (ధనస్సు) ధరించి ఉన్నాడని, నీలగిరి పర్వతంపై ఉదయిస్తున్న సూర్యుడిలాగా తలపై ఘన కిరీటం మెరుస్తోందని పోతన చేసిన వర్ణనలు రాముని రాజసానికి, అద్దం పడతాయి. తెల్లతామరల వంటి కన్నులు, విశాలమైన వక్షస్థలం కలిగిన రాముడు ఒక్కసారిగా తన కళ్లెదుట నిలిచాడని పోతన చెప్పిన విధానం కూడా ఒక లోకోత్తరమైన భక్తి తన్మయత్వాన్ని కలిగిస్తుంది. ఈ పద్యంలో “రాజముఖ్యు డొక్కరుడు” అన్న పదం ద్వారా శ్రీరాముడుని రాజకుమారుడిగానే కలలో కవి ఊహించాడు. ఈ పద్యానికి ప్రధాన జీవం పోతనగారు ప్రయోగించిన ఉపమాలంకారాలు. సీస పద్యంలోని నాలుగు పాదాలలోనూ ఆయన వాడిన ఉపమానాలు అత్యంత సముచితంగా, ప్రకృతి సిద్ధమైన అందంతో మేళవించబడ్డాయి. సీతాదేవిని 'మెరుపు తీగ' (మెరుగు) తోనూ, శ్రీరాముడిని 'నల్లని మేఘం' (మేఘంబు) తోనూ పోల్చడం ప్రకృతి వర్ణనతో కూడిన ఉత్కృష్ట కవిత్వానికి నిదర్శనం. అలాగే, ధనుస్సు ధరించిన స్వామిని 'తీగ అల్లుకున్న తమాల వృక్షం' (వల్లీయుత తమాల వసుమతీజము) అనడం, కిరీట తేజస్సును 'నీలగిరిపై సూర్యుని' (నీల నగాగ్ర సన్నిహిత భానుడు) తో పోల్చడం ద్వారా ఉపమేయ-ఉపమానాలకు కవి తెచ్చిన సార్థకత అత్యంత ప్రశంసనీయం.

పోతన తర్వాత రాముడిని రాచ కుమారుడిగా చిత్రించిన మరొక రాచకవి రఘునాధ నాయకుడు. ఆయన తన వాల్మీకి చరిత్రంలో రాముడుని వేటకు వెళ్ళే రాజుగా చిత్రించిన విధానంచూద్దాం.

సి.మెఱపుపచ్చనిదట్టి యొఱపుగాఁ గటిఁ గట్టి యపరంజిపిడి పీడియంబుఁ జెక్కి
గట్టివి ల్లొక చేతఁ బట్టి వేళొక చేత గోలిమిం చిలకోరికోలఁబూని
రాణించు గొప్ప సుప్పాణియెంటులఁ దాల్చి తరమైనబలు కెంపు తాళి వైచి
మణికిరీటముడంబు మఱపించునొక వింత లాగి యాలోని కుళ్ళాయి వెట్టి
తే.యొక్క చక్క నిజవరాలు నొక్కపిన్న వయసు రాకొమరుఁడు నిరువంకఁగొలువ
వెడఁదకన్నులవాఁడొక పుడమితేఁడునేఁడు నినుబ్రోఁతు నн చాల నిలిచె మ్రోల (వాల్మీకి చరిత్రం, 1-18)

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:10(1), October 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

ఈ పద్యంలో రఘునాధ నాయకుడు సాంప్రదాయ వైష్ణవ రూపంలో కాకుండా, తన కాలపు నాయక రాజుల రాజసానికి ప్రతీకగా శ్రీరాముని వేటగాడి క్షత్రియ వేషధారణలో అత్యంత వైవిధ్యంగా ఆవిష్కరించారు.శ్రీరాముడు నడుముకు మెరుపులా మెరిసే పచ్చని దట్టిని (నడుము గుడ్డను) అందంగా కట్టి, దానికి అపరంజి (మేలిమి బంగారం) పిడి గల కత్తిని (పీడియంబును) దోపారు, ఒక చేతిలో గట్టి విల్లును పట్టి, మరొక చేతిలో చిలక ముక్కు వలె వంగిన కొన గల బాణాన్ని (చిలకోరికోల) ధరించాడు. చెవులకు మేలైన వజ్రాలు (సుప్పాణి) పొదిగిన పోగులను (ఎంటులను), మెడలో విలువైన పెద్ద కెంపుల హారాన్ని ధరించి, రత్న కిరీటపు అందాన్ని సైతం తలదన్నే ఒక వింతైన పద్ధతిలో తలపాగా చుట్టి, దాని లోపల కుళ్ళాయి (టోపీ) పెట్టి ఉన్న శ్రీరాముని రూపం అప్పటి తంజావూరు రాజుల అలంకరణను తలపిస్తుంది. ఒకవైపు అందమైన నిజ వరాహాలు (పందులు), మరోవైపు నవ యవ్వనంలో ఉన్న రాజకుమారులు కొలుస్తుండగా, విశాలమైన కన్నులు కలిగిన ఆ భూపాలుడు (శ్రీరాముడు) "ఈ రోజు నిన్ను రక్షిస్తాను" అంటూ తన కళ్లెదుట నిలిచాడని కవి వర్ణించారు. రఘునాధ నాయకుడు ఈ పద్యంలో "కటిఁ గట్టి", "పీడియంబుర జెక్కి", "చేతర బట్టి" వంటి సులభమైన పదబంధాలతో, "మెఱపుపచ్చని", "గోలిమిం చీలకోరి" వంటి విలక్షణమైన దేశ్య పదప్రయోగాలతో ప్రబంధ భాషా సౌందర్యాన్ని పతాక స్థాయికి తీసుకెళ్లారు. భగవంతుని దివ్యత్వాన్ని అప్పటి కాలపు రాజసం, వేట నేపథ్యంతో జోడించి, శబ్ద చమత్కారంతో దృశ్యమానం చేయడం రఘునాధ నాయకుడు "పద చమత్కార" శైలికి అద్భుత నిదర్శనం. అచ్చ తెలుగు పదాల ముచ్చటగొలిపే ఈ వర్ణనలో రఘునాధ నాయకుడు తననే రాముడిగా వర్ణించినట్లు ద్యోతకమౌతున్నది.

కలలోకి వచ్చిన రాముడిని వర్ణించిన మరొక కవి ఉన్నాడు ఆయనే సారంగ తమ్మయ. తమ్మయ రాసిన వైజయంతి విలాసం అనే నాలుగాశ్వాసాల ప్రబంధం, విప్రనారాయణ చరిత్ర అనే నామాంతరం కలిగింది. తమ్మయ ఈ కావ్యాన్ని రాముడికే అంకితం ఇచ్చాడు.ఇందులో రాముడుఇని వర్ణించిన విధానాన్ని చూద్దాం.

సీ. "రవికోటీరుచి పెంపురవణింపుమణికిరీ టంబువాఁడు సులలాటంబువాఁడు
ప్రతి లేక తనుజోక భాసిల్లుసిరిపేరి జోటివాఁడు సువర్ణ సాటివాఁడు
కరుణారసము మించుకమలాలి వర్షించు చూపువాఁ డెన లేనిరూపువాఁడు
పలువన్నియల మించు కులకించుడామూపు వాటివాఁ డభ్రంబువాటివాఁడు
తే.నగు మొగంబున నెలవంక యలిక మైన తిరుమణి ధరించువాఁ డొక్క దివ్యపురుషుఁ
డేగుట నిలుచుండి నాపేర నీవు సేయు కావ్య మంకిత మొనరింపు భవ్యసరణి." (వైజయంతీ విలాసం1-2)

పద్యంలో కవి ప్రతి చిన్న ఉపవాక్యానికి చివర **'వాఁడు'** అనే పదాన్ని పునరావృతం చేస్తూ అంత్యానుప్రాసాలంకారాన్ని అద్భుతంగా నిర్వహించారు. ఇది పద్యానికి ఒక విశేషమైన శబ్ద సౌందర్యాన్ని, లయబద్ధమైన గేయ గుణాన్ని తెచ్చిపెట్టింది. భగవంతుడిని ఎక్కడో ఉన్న వాడిగా కాకుండా, కళ్లముందు నిలిచిన ఒక ఆత్మీయ పురుషుడిగా భావించడానికి ఈ శైలి తోడ్పడింది. ఈ పద్యంలో బాహ్య శబ్ద సౌందర్యంతో పాటు అంతర్గతంగా అద్భుతమైన అర్థాలంకారాలు (అర్థ వైభవం) దాగి ఉన్నాయి. "సువర్ణ సాటివాఁడు", "నగు మొగంబున నెలవంక యలిక మైన తిరుమణి "అనడంలో ఉపమాలంకారం, కరుణారసము మించుకమలాలి వర్షించు చూపువాఁడు అని అనడంలో రూపకాలంకారం, "రవికోటీరుచి పెంపురవణింపుమణికిరీటంబువాఁడు" అని అనడంలో అతిశయోక్త్యాలంకారాలను కవి సందర్భోచితంగా పోషించాడు.

వీరితో పాటు 19 వ శతాబ్దానికి చెందినవెంకటార్యుడు అనే నామాంతరం కల్గిన కుమార ధూర్జటి కూడా తన కలలో కన్పించిన రాముణ్ణి వర్ణించాడు. ఇతడు అరవీటి చిన వేంకటరాయల ఆస్థాన కవి. ఈయన రాసిన కృష్ణరాయ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:10(1), October 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

విజయం లో ఈ వర్ణన చోటుచేసుకుంది. శ్రీకృష్ణ దేవరాయల ఆస్థానంలో ఉండిన ధూర్జటి ఈయనకు పెద్దతాత. కుమార ధూర్జటి తన కలలో కన్పించిన శ్రీరాముడిని ఎలా వర్ణించాడో చూద్దాం.

సీ. నీలంపునికరంపునెఱనింపు గలవాఁడు డంబై నమణికిరీటంబువాఁడు
తీర మౌకస్తూరిగీఱునామమువాఁడు మకరకుండలకాంతి మలయువాఁడు
కఱిమబ్బుజిగి నొప్పు మెఱుఁగు మేన్జిగివాఁడు మొలకనవ్వులఁ గుల్కు మోమువాఁడు
జంబైదుతలలరాక్షసునిఁ గూల్చినవాఁడు వానితమ్మునిఁ బ్రోచువలను వాఁడు
తే. తళుకుబంగారు సరిగంచువలువవాఁడు తరళ పం కేజరుచిర నేత్రములవాఁడు
రామచంద్రుండు కారుణ్యరసము వెలయ నపుడు నాకలలోనఁ బ్రత్యక్ష మగుచు. (కృష్ణరాయ విజయం1-14)

ఈ పద్యంలో కుమార ధూర్జటి శ్రీరామచంద్రుని దివ్యమంగళ స్వరూపాన్ని, అత్యంత రమణీయమైన శబ్దాలంకారాలతో, ప్రబంధ శైలిలో ఆవిష్కరించారు. నీలమణుల సముదాయం వంటి నల్లని నిగారింపు గల దేహచ్ఛాయతో, కోట్ల సూర్యుల వెలుగుతో మెరిసే రత్న కిరీటంతో వెలిగిపోతున్న రాముని రూపం ఎంతో సుందరంగా ఉంది. రాముని నుదుట దట్టమైన కస్తూరితో పెట్టిన నిలువు నామం (తిరుమణి) ప్రకాశిస్తోందని, ఆయన చెవులకు ధరించిన మకర కుండలాల (చేప ఆకారపు కమ్మలు) కాంతి బుగ్గలపై కదలాడుతోందని కవి చిత్రించారు. కఱిమబ్బు (నల్లని మేఘం) యొక్క మెరుపు వంటి శరీర కాంతితో, పెదవులపై చిరునవ్వులు చిందిస్తున్న ముఖారవిందంతో ఉన్న ఆ శ్రీరామచంద్రుడు పూర్వం ఐదు తలల భయంకర రాక్షసుడైన రావణాసురుడిని సంహరించి , అతని తమ్ముడైన విభీషణుడిని ఆదరించి లంకారాజ్యానికి రాజును చేసిన కరుణామయుడని కవి కీర్తించారు. తళుకులీనే బంగారు సరిగంచు పట్టు వస్త్రాన్ని ధరించి, వికసించిన పద్మాల వంటి చల్లని కన్నులతో కూడిన ఆ శ్రీరామచంద్రుడు తన కలలో కరుణారసం ఉట్టిపడేలా సాక్షాత్కరించాడని కవి వర్ణించారు.

కవి ఈ పద్యంలోని ప్రతి చరణం చివరన "వాఁడు" అనే ప్రథమా విభక్తి ప్రత్యయాన్ని అంత్యప్రాసగా నిలిపి, పద్య నడకలో "నికరంపునెఱనింపు", "మణికిరీటంబు" వంటి లయబద్ధమైన శబ్ద విన్యాసాలను వాడి పద్యానికి అద్భుతమైన నాద సౌందర్యాన్ని తీసుకువచ్చారు. ఈ పద్యంలో అంత్య ప్రాసనే కాకుండా వృత్త్యానుప్రాసాలంకారాన్ని కూడా ప్రయోగించాడు._'న', 'ర', 'ప,ఱ వంటి అక్షరాలను పలుమార్లు ప్రయోగించి శబ్ద సౌందర్యాన్ని సాధించాడు. "కఱిమబ్బుజిగి నొప్పు మెఱుఁగు మేన్జిగివాఁడు"అని శ్రీరాముని శరీర కాంతిని నల్లని మేఘం (కఱిమబ్బు) యొక్క ప్రకాశంతో మరియు మెరుపుతో పోల్చడం_"తరళ పంకేజరుచిర నేత్రములవాఁడు" శ్రీరాముని కన్నులను చంచలమైన తామరపూల (పంకేజ) రేకులతో పోల్చడం వల్ల ఉపమాలంకారం, కారుణ్యరసము వెలయ"అని శ్రీరాముని దయాగుణాన్ని ఒక రసంగా (ద్రవంగా) వర్ణించారు. దయకు, రసానికి మధ్య భేదం లేనట్లుగా అభేదాన్ని కల్పించి చెప్పడం వల్ల రూపకాలంకారాన్ని కవి పోషించాడు.

ప్రబంధ కాలంలో శ్రీకృష్ణ దేవరాయలు రాసిన ఆముక్త మాల్యద లో కూడా స్వప్న వర్ణన ఉంది. శ్రీకృష్ణ దేవరాయులు తన కలలోకి వచ్చిన శ్రీకాకుళ ఆంధ్ర మహావిష్ణువు పేరు తో విష్ణువును అచ్చ తెలుగులో వర్ణించాడు. ఆ వర్ణనను చూద్దాం.

సీ నీలమేఘము డాలు డీలు సేయఁగఁ జాలు మెఱుఁగుఁ జామనచాయ మేనితోడ
నరవిందములకచ్చు లడఁగించు జిగిహెచ్చు నాయతంబగు కన్నుదోయితోడ

Cover Page

International Journal of Multidisciplinary Educational Research
ISSN:2277-7881(Print); Impact Factor :10.16(2026); IC Value:5.16; ISI Value:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:10(1), October 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

బులుఁగురాయని చట్టుపలవన్నె నొఱఁబెట్టు హొంబట్టు జిలుఁగురెట్టెంబుతోడ
నుదయార్క బింబంబు నొఱపు విడంబించు దొరలంగనాడు కౌస్తుభముతోడ

తే.దమ్మి కేలునఁ బెద్దకేల దండయిచ్చులేము లుడిపెడు లేంజూపు లేనగవునఁ
దెలకు దయదెల్పు చిఱునవ్వుతోడఁ గలసి యాంధ్ర జలజాక్షుఁ డట్లని యానతిచ్చె.(ఆముక్త మాల్యద 1-12)

ఈ పద్యం సీస ఛందస్సులో రాయబడింది. భగవంతుని అలంకారాలను, వైభవాన్ని విస్తృతంగా వర్ణించడానికి రాయలు సీస పద్యాన్ని అత్యంత సముచితంగా ఎన్నుకున్నారు. పద్యంలో ప్రధానంగా ఉపమాలంకారం మరియు వ్యతిరేకాలంకారం పోషింపబడ్డాయి. స్వామివారి శరీర కాంతి (చామనచాయ మేను) నీలమేఘం యొక్క ప్రకాశాన్ని కూడా తక్కువ చేసే విధంగా ఉందనడంలో ('డాలు డీలు సేయఁగఁ జాలు') ఉన్నతమైన ఉపమాన వైభవం కనిపిస్తుంది. అలాగే ఆయన విశాల నేత్రాలు తామరపూల అందాన్ని అణచివేస్తున్నాయని ('అరవిందములకచ్చు లడఁగించు'), ఆయన ధరించిన పీతాంబరం గరుత్మంతుని (బులుఁగురాయడు) బంగారు రెక్కల వన్నెను సైతం పరీక్షకు పెడుతోందని, కౌస్తుభమణి ఉదయ సూర్యుని బింబాన్ని ఎగతాళి చేస్తోందని వర్ణించడం ద్వారా లోకంలోని అద్భుతమైన వస్తువుల కంటే భగవంతుని సౌందర్యమే మిన్న అని రాయలు భావగర్భితంగా నిరూపించారు. తేటగీతిలో లక్ష్మీదేవి తన హస్తంతో స్వామికి దండ ఇస్తున్నట్లు, స్వామివారి చిరునవ్వులు లోకాల తాపాలను హరిస్తున్నట్లు చూపడం ద్వారా శృంగార, కరుణ రసాల సమ్మేళనాన్ని కవి సాధించారు. పద్యంలో వాడిన తెలుగు మరియు సంస్కృత సమాసాల కూర్పు అద్భుతమైన శబ్ద లయను సృష్టించింది. డాలు డీలు సేయఁగఁ జాలు" అనే చోట డంబములను హరించడం అనే అర్థంలో 'డీలు' అనే దేశ్య పదప్రయోగాన్ని ఎంతో చాకచక్యంగా చేశారు."బులుఁగురాయని చట్టుపలవన్నె" (గరుత్మంతుని రెక్కల పసిడి రంగు) మరియు "హొంబట్టు జిలుఁగురెట్టెంబు" (మెరిసే పట్టు వస్త్రం) వంటి అచ్చతెలుగు పదబంధాలు రాయల భాషా పటిమకు, కల్పనా శక్తులకు నిదర్శనాలు. పద్యం అంతటా 'తోడ' అనే తృతీయా విభక్తి ప్రత్యయాన్ని అంత్యప్రాసగా ఉపయోగించడం వల్ల పద్య నడకకు ఒక నృత్య సదృశ్యమైన లయ, గేయ సౌందర్యం చేకూరాయి.

రాముణ్ణి కలలో కీర్తించినట్లు కృష్ణుని కూడా కలలో కీర్తించిన, వర్ణించిన కవులు కూడా ఉన్నారు. అలాంటి వారిలో ప్రబంధ కాలపు కవి చింతలపూడి ఎల్లనార్యుడు. రాధామాధవకవి అని నామాంతరం కలవాడు. విజయ నగరం రాయల ఆస్థానంలో ఉండేవాడని ప్రతీతి. ఈయన రాసిన కావ్యం రాదామాధవం. ఈ కావ్యాన్ని శ్రీరామునికి అంకితం అంకితం చేశాడు. ఇందులో కలలో కన్పించిన కృష్ణుడిని వర్ణించిన విధానాన్ని ఇప్పుడు చూద్దాం.

సీ. మంజీరనీలాలికామాలికాసంశోభి తాంఘ్రిపంకేజద్వయంబుతోడఁ
గౌస్తుభమాణిక్యగగనమణిప్రభా కలితవక్షోగ్రహభాగంబుతోడ
. శంఖఫలోపేతసముధికదీర్ఘ భు జాకల్పభూరుహశాఖతోడ
నాసికామౌక్తికనవసుధారసబిందు భాసితాస్యేందుబింబంబుతోడ
తే. రత్నకాంచన పీతాంబరంబుతోడ నంబురుహరాగమణికిరీటంబుతోడ
నగవుఁ గరుణయుఁ గలలోచనములతోడ గంటి నామది నొక నీలకంఠరంబు. (రాధామాధవం 1-18)

ఈ పద్యంలో కవి శ్రీకృష్ణుని అంగాంగ సౌందర్యాన్ని ఉపమానాలతో, సంస్కృత సమాస భూయిష్టమైన ప్రౌఢ శైలిలో అద్భుతంగా ఆవిష్కరించారు. స్వామివారి పాదపద్మాలు మంజీరాలు (అందెలు), నీలమణుల కాంతులతో, భ్రమర సమూహాల వలె నల్లని ప్రకాశంతో విరాజిల్లుతున్నాయని కవి చిత్రించారు. ఆయన వక్షస్థలం కౌస్తుభమణి, సూర్యకాంతమణుల దివ్య తేజస్సుతో మెరిసిపోతుండగా, శంఖం వంటి హస్తాల రేఖలతో నిండిన ఆ దీర్ఘ బాహువులు కోరికలను తీర్చే కల్పవృక్ష శాఖల్లా (కొమ్మల్లా) శోభిల్లుతున్నాయి. ముక్కుకు ధరించిన ముత్యపు కాంతి, చంద్రబింబం

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:10(1), October 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

లాంటి స్వామి ముఖారవిందంపై అమృత బిందువులా ప్రకాశిస్తోందనడం కవి భావనాశక్తికి నిదర్శనం. రత్నాలు, బంగారు తీగలతో నేసిన పీతాంబరాన్ని (పొంబట్టు వస్త్రాన్ని) ధరించి, పద్మరాగమణులు పొదిగిన కిరీటంతో వెలిగిపోతూ, కళ్ళలో కరుణ, పెదవులపై చిరునవ్వులు చిందిస్తున్న కృష్ణుడిని నా మనస్సులో దర్శించానని కవి వర్ణించారు. ఇక్కడ కవి భగవంతుడిని నేరుగా కృష్ణుడనకుండా "నీలకంఠరంబు" (నీలమణి వంటి కంఠం కలవాడు లేదా నెమలి వంటి నల్లని ఛాయ కలవాడు) అని ధ్వన్యాత్మకంగా సంబోధించడం, "తోడన్" అనే పదాన్ని ప్రతీ చరణంలోనూ తృతీయ విభక్తి తోడి ప్రాసగా లయబద్ధంగా ఉపయోగించి పద్యానికి ఒక గంభీరమైన నాద సౌందర్యాన్ని, నడకను తీసుకురావడం కవి శిల్ప చాతుర్యానికి నిదర్శనం.

ఈ పద్యంలో కవి అంతర్గతంగాను, బాహ్యంగాను అత్యంత ప్రతిభావంతమైన శబ్ద, అర్థాలంకారాలను మేళవించి పద్యానికి అపారమైన కవితా వైభవాన్ని చేకూర్చారు. మొదటిగా, పద్యంలోని ప్రతి పాదం చివర 'తోడన్ / తోడ' అనే పదాన్ని పునరావృతం చేయడం వల్ల అంత్యానుప్రాసాలంకారం సిద్ధించి, పద్య నడకకు ఒక లయబద్ధమైన శబ్ద సౌందర్యం చేకూరింది. అలాగే, మొదటి పాదంలో 'మంజీరనీలాలికామాలికా' అంటూ వృత్యానుప్రాసాలంకారాన్ని కూడా కవి చక్కగా నిర్వహించారు. ఇక అర్థాలంకారాల విషయానికి వస్తే, కృష్ణుడి ముఖాన్ని చంద్రబింబంతో సమానంగా అభేదంగా వర్ణించడం వల్ల (భాసితాస్యేందుబింబంబు – ఆస్యము అనెడి ఇందుబింబము) మరియు ఆయన దీర్ఘ బాహువులను కల్పవృక్షపు కొమ్మలుగా చిత్రించడం వల్ల (భుజాకల్పభూరుహశాఖ – భుజము అనెడి కల్పవృక్ష శాఖ) ఇందులో రూపకాలంకారం ప్రస్ఫుటమవుతోంది. స్వామివారి పాదాలను పద్మాలతో పోల్చిన వర్ణనలో (తాంఘ్రిపంకేజద్వయంబు) మరియు కంటిచూపులోని దయను రసంగా చెప్పిన విధానంలో సైతం రూపక వైభవం కనిపిస్తుంది.

కలలో కన్పించిన గోపాలుడి చేతనే అతని వర్ణన చేయించిన కవి చెన్నమరాజు చెన్నమరాజు. ఇంటి పేరు, ఒంటిపేరు ఒకటిగా ఉన్నవాడు.ఇతను రాసిన కావ్యం చారు చంద్రోదయం. కలలో గోపాలుడు కవిని పరిచయం చేసుకుని, తనను తాను వర్ణించుకొని, కావ్యాన్ని అంకింతం ఇవ్వమని అడిగాడు. చెన్నమరాజు వర్ణన ఎలా ఉందో చూద్దాం.

సీ. "సాదుబృందావనోజ్జ్వల వేలనము వాఁడ విలసితవంశా ప్తిఁ జెలఁగు వాఁడ
చారసంతానవిశ్రుతచరిత్రము వాఁడ విజయానుగతవృ త్తివెలయు వాఁడ
సద్ద్విజప్రణుతభాస్వరవర్తనము వాఁడ ప్రద్యుమ్నగురుఁ డనంబఱఁగు వాఁడ
దైవద్రుమమహాదానవై పుణి వాఁడ లలితసత్యాసక్తి నలరు వాఁడ

గీ. ప్రబలభద్రానూతివై భవము వాఁడ సురభిచక్రైక పాలనస్ఫురణ వాఁడ
ననుచుఁ దనచర్యఁ దెల్పి యత్యంత చాతు రీగరిమఁ బల్కె పురుషవరేణ్యుఁ డొక్కఁడు". (చారుచంద్రోదయం 1 -12

ఈ పద్యం అంతటా ప్రబంధ యుగ కవిత్వానికి ప్రాణమైన శ్లేషాలంకార వైభవం (ఒకే పదానికి రెండు వేర్వేరు అర్థాలు స్ఫురించడం) మరియు   నాద శిల్పం అత్యున్నత స్థాయిలో ఆవిష్కృతమయ్యాయి. పద్యంలో సాగిన 'వాఁడ' అనే అంత్యప్రాస పద్య నడకకు సంగీతాత్మకమైన లయను చేకూర్చింది. కవి ఇందులో నాయకుని గుణవర్ణనను ఒకవైపు ప్రకృతి/ఆధ్యాత్మిక వస్తువులతోనూ, మరోవైపు అతని లౌకిక పరాక్రమంతోనూ ముడిపెడుతూ అద్భుతమైన పదబంధాలను సృష్టించారు. "సాదుబృందావనోజ్జ్వల వేలనము వాఁడ" అనడంలో సాధువుల సమూహాన్ని

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:10(1), October 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

రక్షించేవాడని ఒక అర్థం కాగా, బృందావనంలో విహరించిన శ్రీకృష్ణుని తత్వ సంకేతం మరొక అర్థంగా స్ఫురిస్తుంది. "విలసితవంశా ప్టిఁ జెలఁగు వాఁడ"(మంచి వంశంలో పుట్టినవాడు / చక్కని మురళిని చేతబట్టినవాడు), "విజయానుగతవృత్తి వెలయు వాఁడ" (ఎల్లప్పుడూ విజయాలను అందుకునేవాడు / అర్జునుడిని అనుసరించినవాడు), "ప్రద్యుమ్నగురుఁ డనంబఱఁగు వాఁడ" (గొప్ప సద్గుణాలు కలవాడు / ప్రద్యుమ్నునికి తండ్రి వంటివాడు) మరియు "లలితసత్యాస క్తి నలరు వాఁడ" (సత్యంపై ఆసక్తి కలవాడు / సత్యభామా ప్రియుడు) వంటి ప్రతి విశేషణం శ్లేషాత్మకంగా సాగుతూ భాషపై కవికున్న పట్టును నిరూపిస్తుంది. తేటగీతిలో "సురభిచక్రైకపాలనస్ఫురణ వాఁడ" అంటూ భూమండలాన్ని ఏకఛత్రాధిపత్యంగా పాలించే సామర్థ్యాన్ని అత్యంత చమత్కారంగా కవి వర్ణించారు. తన చరిత్రను తానే అత్యంత చాతుర్యంతో చెప్పుకుంటూ ఒక దివ్యపురుషుడు సాక్షాత్కరించాడనే భావాన్ని, శబ్దాలంకారాలతో శ్రోతలకు శ్రవణ సుభగత్వం కలిగేలా మలిచిన అద్భుత కవితా ఖండం ఈ పద్యం.
చెన్నమరాజు లాగే గోపాలుడిని కలలో వర్ణించిన రాజకవి ఇంకొకరు ఉన్నారు. ఆయనే జటప్రోలు సంస్థాన పాలకుడిగా ఉండిన సురభి మాధవరాయలు. ఈయన రచించిన చంద్రికాపరిణయంలో తన కలలోకి వచ్చిన మదన గోపాలుడిని ఈ విధంగా వర్ణించాడు.

> సీ. పరువంపుననగుంపు బలితంపుజిగిపెంపు గని యొప్పు పాణియుగ్మములతోడఁ,
> జెలువందు నరవిందములయందములు చిందననువొందఁ గల కన్నుఁగొనలతోడ,
> జగడంబు గనునంబుముగయంబుజగడంబు మేలంబులాడు నెమ్మేనితోడఁ,
> దులకించు బలుమించుఁ తలఁకించు నెఱమించు గమి మించు హేమాంశుకంబుతోడ,
> తే. మారుఁ బలుమాఱు గేరు మైతీరుతోడ, సోము నలయించు నెమ్మోముగోముతోడఁ,
> బరఁగు మాపాలిమదనగోపాలమూర్తి యంచితస్ఫూర్తి సాక్షాత్కరించి పలికె. (చంద్రికా పరిణయం 13)

ఈ పద్యం అంతటా అచ్చతెలుగు పదాల జిగిబిగి, మేళవింపుతో కూడిన ప్రౌఢ ప్రబంధ భాషా సౌందర్యం గంగాలహరిలా ప్రవహించింది. కవి ఇందులో వాడిన శబ్దాలంకారాలు, ముఖ్యంగా వృత్యానుప్రాస మరియు అంత్యానుప్రాసలు పద్యానికి అద్భుతమైన నాద శిల్పాన్ని, సంగీతాత్మకమైన లయను చేకూర్చాయి. మొదటి పాదంలో "పరువంపు ననగుంపు బలితంపు జిగిపెంపు" అంటూ 'ంపు' అనే అక్షరాల పునరావృత్తితో మదన గోపాలుడి హస్తాల కోమలత్వాన్ని ధ్వనింపజేయడం, నాలుగో పాదంలో "బలుమించుఁ తలఁకించు నెఱమించు గమి మించు" అంటూ 'మించు' అనే శబ్దాన్ని పదే పదే ప్రయోగిస్తూ పీతాంబరపు మెరుపుల వేగాన్ని కళ్ళకు కట్టడం కవి శబ్దశాసనత్వానికి నిదర్శనం. మూడవ పాదంలో "జగడంబు గనునంబు ముగయంబు జగడంబు మేలంబులాడు" అనే పదబంధంలో 'అంబుముగయంబు' (నల్లని మేఘాల సమూహం) అనే పదప్రయోగంతో మదన గోపాలుడి మేని ఛాయను వర్ణించిన తీరు భాషపై కవికున్న పట్టును చాటుతుంది. వీటన్నింటికీ మించి, సీస పద్యంలోని ప్రతి పాదం చివరన "తోడన్" అనే తృతీయ విభక్తి ప్రత్యయాన్ని అంత్యప్రాసగా నిలిపి, వాక్యనిర్మాణంలో ఒకే రకమైన శైలీగత సమతుల్యతను సాధించడం ఈ పద్యంలోని భాషా పరమైన పరమావధి. భావానికి తగినట్లుగా పదాలను ముత్యాల్లా కూరుస్తూ, తెలుగు భాషలోని తియ్యదనాన్ని భక్తి రసంతో ముడిపెట్టి ఆవిష్కరించిన అద్భుత భాషా సృష్టి ఈ పద్యం.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:10(1), October 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

శ్రీరాముడు, కృష్ణుడు, విష్ణువులనే కాకుండా నరసింహమూర్తిని కలలో వర్ణించిన కవులు కూడా ఉన్నారు. అలాంటి వారిలో పిల్ల వసుచరిత్రగా పేరుపొందిన కవిరాజమనోరంజనమును,అనిరుద్ధ చరిత్రను రాసిన కనపర్తి అబ్బయామాత్యుడు. అయన తన అనిరుద్ధ చరిత్రలో కల్లో కన్పించి నరసింహమూర్తిని ఈ విధంగా వర్ణించాడు.

సీ. సంపూర్ణ పూర్ణిమాచంద్రబింబము వంటి మోమునఁ జిఱునవ్వు మొలకలెత్త
నంక పీఠమున సుఖాసీనయైయున్న కమలావివాసవిభ్రమ మెసంగ
శంఖచక్ర గదాబ్జ సంశోభితములైన బాహాచతుష్ట యప్రభలు నిగుడ
గ్రైవేయ మకుట కంకణ కుండలాంగద హారావళులు మేన నందగింప

తే. బాలికాహస్త పంకజాలోలచారు చామరానిలమోదిత స్వాంతుఁ డగుచు
దివ్య సింహాసనంబునఁ దేజరిల్లు మోహనాకారు నృసింహమూర్తిఁ గంటి. (అనిరుద్ధ చరిత్ర 1-21)

ఉగ్రరూపుడైన నరసింహస్వామిని పరమ శాంతమూర్తిగా, శృంగార-భక్తి రసాల మేళవింపుగా మార్చిన అద్భుత భావనా బలత్వం ఈ కవిత్వంలో కనిపిస్తుంది. నిండు చంద్రుని వంటి ముఖంపై చిరునవ్వులను 'మొలకలెత్తడం' అనడం ద్వారా కవిచిరునవ్వుకు జీవత్వాన్ని ఇచ్చాడు. నరసింహమూర్తి ప్రసన్నతనుకవి మనోహరంగా అంకురింపజేశారు. 'కమలావివాసవిభ్రమ మెసంగ' అంటూ లక్ష్మీదేవి సాన్నిధ్యం వల్ల స్వామికి కలిగిన ఆనంద విలాసాన్ని ధ్వనింపజేయడం కవి యొక్క ఔచిత్య స్ఫురణకు నిదర్శనం. భీకర ఆయుధాలు ధరించే చేతుల్లో పద్మాన్ని (అబ్జ) కూడా చేర్చి, 'బాహాచతుష్టయప్రభలు' అంటూ ఆ చేతుల నుండి వెలువడే కాంతిని వర్ణించడం ద్వారా ఒక దివ్యమైన దృశ్యరూపాన్ని (Visual Imagery) కల్పించారు. 'గ్రైవేయమకుట...' అంటూ సాగే సుదీర్ఘ సంస్కృత సమాసంతో పద్యానికి గౌడీ రీతి నడకను, శబ్ద శోభను చేకూర్చారు. చివరగా, సేవకురాండ్ర చేతి చామరాల గాలికి స్వామివారి 'స్వాంతం' (మనస్సు) మోదము చెందిందని చెప్పడం ద్వారా, భగవంతుడు కేవలం శిలా విగ్రహం కాదు, సజీవంగా భక్తుల సేవలను ఆస్వాదిస్తున్నాడనే భావ శిల్పాన్ని కవి అత్యంత ప్రౌఢంగా మలిచారు. ఈ పద్యంలో కవి వాడిన శబ్దాల పొందిక, దృశ్యీకరణ మరియు రసపోషణే ఇందులోని అసలైన కవిత్వ సంపద.

ఇంతవరకు వివిధ వైష్ణవ దేవుళ్ళ వర్ణనలను కవులు తమ కలలో ఎలా వర్ణించారో, వర్ణించే క్రమంలో ఎలాంటి కవిత్వ పటుత్వ సంపదలను ఉపయోగించారో చూసాం. ఇప్పుడు శైవ కవుల కలల్లో కన్పించిన శివుడిని వర్ణించిన విధానాన్ని, కవిత్వ తత్వాన్ని చూద్దాం.

శివుడిని కలలో వర్ణించిన చాలామంది కవులలో కూచిమంచి తిమ్మకవి ఒకరు. ఆయన రాసిన నీలాసుందరి పరిణయం అచ్చతెలుగు కావ్యం. అందులో తన కలలోకి వచ్చిన శివుడిని అచ్చతెలుగులో వర్ణించాడు. ఆ వర్ణన ఇలా ఉంది.

సీ. "పసిదిండిమెక పుఱక్కసితోలుమొలఁ జుట్టి, కేల ముమ్మొనవాలు గీలుకొలిపి
చిన్నివెన్నెల చేని సికపువ్వుగాఁ బూని, పెనుచంక నొకజింకపిల్ల నిటికి
జడలలోఁ దెలినిటీ చదలేటిజా ల్దాటి, భా నోంద వెలిబూది మేన నలఁది
తోరంపుఁజిల్వరా తొడవు లిమ్ముగఁ దాల్చి, యొనరు బున్కసరములు కుదురుపటిచి

తే. మోముఁదమ్మిని జిఱునవ్వుమొలక లెత్త, గుబ్బలులతేనిగారాపుఁగూతుతోడ
నుక్కు మిగిలినబలుగిబ్బజిక్కి నెక్కి, కొమరుదలుకొ త్తమోలఁ గన్గొనఁగనయ్యె".(నీలాసుందరీపరిణయము1-13)

ఈ పద్యంలో కవి పరమశివుని రౌద్ర, శాంత రూపాల కలగలిపిన దివ్యత్వాన్ని అద్భుతంగా ఆవిష్కరించారు. శివుడు బంగారం వంటి చర్మం గల పులిని చంపి, ఆ రాక్షస పులితోలును (పసిదిండిమెక పుఱక్కసితోలు) నడుముకు

మొలబట్టగా చుట్టి, చేతిలో మూడు మొనల పదునైన త్రిశూలాన్ని (ముమ్మొనవాలు) ధరించారని కవి వర్ణించారు. చల్లని వెన్నెలను కురిపించే చంద్రకళను (చిన్నివెన్నెల చేని) తలపై శిరోభూషణంగా ధరించి, చంకన ఒక లేడిపిల్లను (జింకపిల్ల) ఇరికించుకొని, జడలలో తెల్లని నీరు గల ఆకాశగంగను (చదలేటిజాలు) నిలుపుకున్నారని చిత్రించారు. శరీరం నిండా తెల్లటి విభూతిని (వెలిబూది) అలదుకొని, పెద్ద పాములనే (జిల్వరా) ఆభరణాలుగా తాల్చి, పుర్రెల దండలను (బుర్కసరములు) నుదుటి భాగానికి తగిలించుకున్న ఆ ఈశ్వరుని రూపం జడధారియైన శివుని తత్వాన్ని పట్టి ఇస్తుంది. ముఖపద్మంలో (మోముదమ్మి) చిరునవ్వులు చిందిస్తూ, హిమవంతుని కూతురైన పార్వతీదేవితో (గుబ్బలులతేని గారాపుగూతు) కలిసి, బలిష్ఠమైన నంది వాహనాన్ని (బలుగిబ్బ) ఎక్కి తన కళ్లెదుట ప్రత్యక్షమయ్యాడని కవి వర్ణించారు. ఈ పద్యం యొక్క ప్రధాన విశేషం దీని భాషా సౌందర్యం. కవి ఇందులో సంస్కృత పదాల జోలికి వెళ్లకుండా "పసిదిండిమెకము" (బంగారు మృగము/పులి), "ముమ్మొనవాలు" (త్రిశూలము), "చదలేరు" (ఆకాశగంగ), "వెలిబూది" (తెల్లని విభూతి), "బుర్కసరములు" (పుర్రెల దండలు), "బలుగిబ్బ" (ఎద్దు/నంది) వంటి అచ్చతెలుగు, దేశ్య పదాలను అత్యంత ప్రౌఢంగా ప్రయోగించి పద్యానికి ఒక వింతైన కాంతిని తెచ్చారు. పద్యంలోని పాదాల్లో సాగిన అంత్యప్రాసలు, సరళమైన శబ్దాల కూర్పు శివుని రూపాన్ని దృశ్యమానం చేస్తూ చదువరుల మనస్సులో భాషా పరమైన రసానుభూతిని కలిగిస్తాయి.

తిమ్మకవిలాగే శివుణ్ణి కలలో వర్ణించిన మరొక కవి బిజ్జల తిమ్మ భూపాలుడు. ఈయన రాసిన అనర్ఘ రాఘవం సంస్కృత అనర్ఘరాఘవం కు అనువాదం. ఈ కవి ఆలంపూరు ప్రాకటూరు ప్రాంతం వాడు. తన కావ్యాన్ని ప్రాకటూరి రామేశ్వరస్వామికి అంకితమిచ్చాడు. తన కలలో కన్పించిన రామేశ్వరుడిని ఇలా వర్ణించాడు.

సీ. జడలఁ బెంపగు జాలు నొడలి కింపగు డాలు పొడల సొంపగు శాలు వడరువాఁడు
చలువవంచిన సొమ్ము నలువ వంచిన హమ్ము చిలువ నుంచిన బొమ్ము గలుగువాఁడు
గిరిని నిల్చినజోక కరిని గెల్చినఢాక కిరిని గూల్చిన వీఁక మెఱయువాఁడు
కాఁడి మోసినడాలు లేఁడి డాసిన కేలు వాఁడి సేసినవాలు వఱలువాఁడు
తే. నమరులను బ్రోచుమహిమచే నమరువాఁడు ప్రాకటూరి పురీశుఁడై ప్రబలువాఁడు,
శాశ్వతై శ్వర్యకరుఁడు రామేశ్వరుండు కరుణమీఱంగఁ గలలోనఁ గాన నయ్యె. (అనర్ఘరాఘవం 1-15)

పై పద్యంలోని కవిత్వ తత్వం ప్రధానంగా నాద సౌందర్యం మరియు అంత్యానుప్రాసాల చమత్కారంతో నిండి ఉంది. పద్యంలోని ప్రతి పాదంలోనూ మూడు విభాగాలుగా విభజిస్తూ కవి వాడిన పదాల పొందిక (ఉదాహరణకు: జాలు-డాలు-శాలు, సొమ్ము-హమ్ము-బొమ్ము, జోక-ఢాక-వీఁక) పద్యానికి ఒక విశిష్టమైన గంభీర నడకను, శబ్దాలంకార శోభను తెచ్చిపెట్టింది. బాహ్య సౌందర్య వర్ణనతో ప్రారంభించి, పురాణ గాథల అంతరార్థాన్ని ధ్వనింపజేయడం కవి భావ వైదుష్యానికి నిదర్శనం. జడల నుండి ప్రవహించే గంగ (జాలు), పులితోలు వస్త్రం (శాలు), బ్రహ్మ గర్వాన్ని అణచడం (నలువ వంచిన హమ్ము), పాములను ఆభరణాలుగా చేసుకోవడం (చిలువ నుంచిన బొమ్ము) వంటి విశేషణాల ద్వారా శివుని రూపాన్ని కళ్లకు కట్టించారు. కైలాసగిరిపై నిలవడం, గజాసురుడిని జయించడం, కిరాతార్జునీయంలో పందిని కూల్చిన శౌర్యం వంటి శివ లీలలను 'జోక, ఢాక, వీఁక' వంటి వీరరస స్ఫురక పదాలతో కవి అత్యంత సమర్థవంతంగా దృశ్యమానంచేశారు.

సారంగధరీయం అనే త్ర్యర్థి కావ్యాన్ని రాసిన పోకూరి కాశీపతి కూడా తనకలలో కన్పించిన శివుడిని వర్ణించాడు. చిత్ర కవిత్వంతో కూడుకున్న ఈ కావ్యంలో శివుడిని వర్ణించిన విధానాన్ని చూద్దాం.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:10(1), October 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

సీ. ధీరసన్నుతమైన దివ్యధర్మంబును ధర్మమై తగు కలధౌతరాశి
కలదౌతరాశినాఁ గ్రాలెడు పురమును పురమునందున వెలిబూదిపూత
పూతమౌ స్వర్నదీ భూషితంబగు శిఖ శిఖలీను నిటలదృకరంబు
కరిమునందుననుు చక్కనగు సారంగంబు సారంగ చర్మవస్త్ర విలసితము

గీ. సితరుచిరయుక్త గోపతిఁ జెలఁగు డాలు లుమించిన గట్ల రాచూలి సరస
సరస సల్లాపములుగల సాంబమూర్తి మూర్తిఁజూపించె నాస్వప్నమునను గనను. (సారంగధరీయం 1-18)

ఈ పద్యంలో 'ముక్తపదగ్రస్తం' అనే శబ్దాలంకార వైచిత్రి పరమ రమణీయమైన ఆలంకారిక శోభను సంతరింపజేసింది. ఒక పాదం లేదా వాక్యం చివర వదిలేసిన శబ్దాన్ని, వెంటనే తర్వాతి పాదం మొదట్లో స్వీకరిస్తూ పద్యమంతటా (దివ్యధర్మంబును-ధర్మమై, కలధౌతరాశి-కలదౌతరాశినాఁ, పురమును-పురమునందున, వెలిబూదిపూత-పూతమౌ, శిఖ-శిఖలీను, సారంగంబు-సారంగ, సరస-సరససల్లాపములు, సాంబమూర్తి-మూర్తి) అల్లిన తీరు కవి యొక్క అసాధారణ అలంకారిక ప్రతిభకు నిదర్శనం. దీనితో పాటు, ఒకే శబ్దాన్ని రెండు వేర్వేరు అర్థాల్లో ఉపయోగిస్తూ 'సారంగంబు' అంటే చేతిలోని లేడి అని, 'సారంగ చర్మవస్త్ర' అంటే పులితోలు అని శ్లేషాలంకార చమత్కారాన్ని కూడా కవి ఇందులో ప్రదర్శించారు. అలాగే, 'వెలిబూదిపూత పూతమౌ' వంటి చోట్ల హల్లుల ఆవృత్తితో వృత్త్యనుప్రాసను, శివుని దివ్య స్వరూపాన్ని (విభూతి, మూడో కన్ను, గంగ, పులితోలు, నంది వాహనం) ఉన్నది ఉన్నట్లుగా మనోహరంగా చిత్రించడం ద్వారా స్వభావోక్త్యలంకారాన్ని ఇమిడ్చారు. ఈ విధంగా కవి శబ్ద, అర్థ అలంకారాలను పరస్పరం మేళవించి, పద్యం చదువుతుంటే ఒక అందమైన నృత్య భంగిమలా సాగిపోయేలా, అద్భుత నాద లయతో ఈ పద్యాన్ని అలంకారభూషితం చేశారు.

ముగింపు:
ప్రాచీన తెలుగు సాహిత్యంలో కవుల కలలు మరియు అందులోని ఇష్ట దేవతా వర్ణనలు కేవలం పౌరాణిక నమ్మకాలు లేదా ఒక సంప్రదాయ కావ్య శిల్పాలు మాత్రమే కావని ఈ వ్యాసం ద్వారా స్పష్టమవుతోంది. సిగ్మండ్ ఫ్రాయిడ్, కార్ల్ యూంగ్ల పాశ్చాత్య మనోవిశ్లేషణ సిద్ధాంతాలు మరియు ఆధునిక న్యూరోసైన్స్ వెలుగులో విశ్లేషించినప్పుడు, ఈ స్వప్న వృత్తాంతాలు కవుల తీవ్రమైన సృజనాత్మక తపనకు, అంతర్లీన మనస్తత్వానికి లభించిన అత్యున్నత అచేతన ఆవిష్కరణలని మంకితెలుస్తున్నది. తిక్కన, పోతన, శ్రీకృష్ణదేవరాయలు మొదలైన యుగకర్తలైన కవులు తమ కలలలో దైవత్వాన్ని దర్శించి, శబ్ద-అర్థ అలంకారాలతో, అచ్చతెలుగు పదాల జిగిబిగితో అద్భుతమైన కవిత్వాన్ని ఆవిష్కరించారు. శైవ కవుల కలలు అచ్చతెలుగుపదాలతో వైరాగ్య-గురు తత్వాన్ని ప్రతిబింబిస్తే, వైష్ణవ కవుల కలలు ఐశ్వర్య ప్రతీకలతో కూడిన రాజస వైభవాన్ని, మధుర భక్తిని చాటిచెప్పాయి. కవులు తమ కావ్య రచనా ప్రతిభకు దైవిక కార్యమనే గౌరవాన్ని ఆపాదించడం ద్వారా కావ్యాలకు దైవత్వాన్ని సంపాదించుకున్నారు. అంతిమంగా, పాశ్చాత్య సాహిత్యంలో జరిగిన సాహిత్య పరిశోధనల వలె, తెలుగు అవతారికా స్వప్నాలు కూడా కవుల తాత్విక, నైతిక ఆకాంక్షలను సమాజానికి చాటిచెప్పే శక్తివంతమైన సాహిత్య సాధనాలని ఈ వ్యాసం సవినయంగా తెలియజేస్తున్నది.

సమగ్ర ఆధార గ్రంథాల సూచి (Comprehensive Works Cited) .

1. అన్నపురెడ్డి బుద్ధఘోషుడు . *కలలకు అర్థం చెప్పడం ఎలా?* పల్లవి పబ్లికేషన్స్ 2016.
2. అబ్బయామాత్యుడు, కనపర్తి. *అనిరుద్ధ చరిత్రము.* వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, 1952.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:10(1), October 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

3. అగ్నివేశుడు, మరియు చరకుడు. *చరక సంహిత* (సూత్రస్థానము). చౌకంభా సంస్కృత్ సిరీస్ ఆఫీస్, 2012.
4. ఎల్లనార్యుడు, చింతలపూడి. రాధామాధవము. ఎడిటర్: వేదము వేంకటరాయశాస్త్రి, వేదము వేంకటరాయశాస్త్రి అండ్ బ్రదర్స్, 1955.
5. కళ్యాణి, శిష్ట్లా. తెలుగు సాహిత్యంలో స్వప్న వృత్తాంతాలు - ఒక పరిశీలన. పిహెచ్.డి. సిద్ధాంత గ్రంథం, ఆంధ్ర విశ్వవిద్యాలయం. శోధగంగ.
6. కాళిదాసు, మహాకవి. అభిజ్ఞానశాకుంతలము. ఎడిటర్ మరియు అనువాదకుడు: ఎం. ఆర్. కాలే, మోతీలాల్ బనారసిదాస్ పబ్లిషర్స్, 2010.).
7. కాళిదాసు, మహాకవి. మేఘదూతము. ఎడిటర్: ఇ. ஹெச். జుల్ట్జ్, చౌకంభా విద్యాభవన్, 2014.
8. కృష్ణదేవరాయలు, శ్రీ. ఆముక్తమాల్యద (విష్ణుచిత్తీయము). వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, 1930.
9. కాశీపతి, పోకూరి. సారంగధరీయము (త్ర్యర్థి కావ్యము). ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, 1978.
10. కూచిమంచి తిమ్మకవి. *నీలాసుందరీపరిణయము* (అచ్చతెలుగు ప్రబంధము*)*. వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, 1924.
11. కుమార ధూర్జటి (వెంకటార్యుడు). కృష్ణరాయ విజయము. ఎడిటర్: కాశీనాథుని నాగేశ్వరరావు, ఆంధ్రపత్రిక ప్రెస్, 1916.
12. చెన్నమరాజు. *చారుచంద్రోదయము*. వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, 1920.
13. తమ్మయ, సారంగ. వైజయంతీ విలాసము (విప్రనారాయణ చరిత్ర*)*. వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, 1912.
14. తిక్కన సోమయాజి. శ్రీమదాంధ్ర మహాభారతము (విరాటపర్వము). ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రచురణ, 1971.
15. తిమ్మ భూపాలుడు, బిజ్జల. అనర్ఘరాఘవము. ఆంధ్ర సారస్వత పరిషత్తు, 1962.
16. నాయకుడు, రఘునాథ. వాల్మీకి చరిత్రము. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, 1968.
17. పతంజలి, మహర్షి. పతంజలి యోగసూత్రములు. రామకృష్ణ మఠం ప్రచురణలు, 2008
18. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం. *తెలుగు ప్రబంధాలలో అవతారికా స్వప్నాలు — ఒక సాంస్కృతిక సాహిత్య అధ్యయనం*. పిహెచ్.డి. సిద్ధాంత గ్రంథం, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం. *శోధగంగ*.
19. పోతన, బమ్మెర. శ్రీమదాంధ్ర భాగవతము (మొదటి సంపుటము). ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రచురణ, తెలుగు అకాడమీ, 1977.
20. బాణభట్టు. కాదంబరి. ఎడిటర్: పీ. వీ. కాణే, మోతీలాల్ బనారసిదాస్ పబ్లిషర్స్, 2016.
21. భాసుడు, మహాకవి. స్వప్నవాసవదత్తం. ఎడిటర్ మరియు అనువాదకుడు: సి. ఆర్. దేవధర్, మోతీలాల్ బనారసిదాస్ పబ్లిషర్స్, 2009.
22. మాధవరాయలు, సురభి. చంద్రికాపరిణయము. వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, 1928.
23. వ్యాసమహర్షి. శ్రీమద్భగవద్గీత మరియు వేదములు (ఋగ్వేదము, అథర్వణ వేదము). వైదిక సంశోధన మండలం, 1995.
24. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం. తెలుగు కావ్య నాటకాల్లో స్వప్న శిల్పం — మనోవైజ్ఞానిక పరిశీలన. పిహెచ్.డి. సిద్ధాంత గ్రంథం, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం. శోధగంగ.
25. శ్రీ బృహదారణ్యకోపనిషత్ (శాంకరభాష్య సహితము). శ్రీ రామకృష్ణ మఠం, 2015. (స్వప్న సంధి స్థాన నిర్వచనం - 4.3.11).
26. శ్రీ మాండూక్యోపనిషత్ (గౌడపాద కారికలతో). గీతా ప్రెస్, 2011. (స్వప్న/తైజస స్థాన నిర్వచనం - శ్లోకం 4).

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:10(1), October 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

27. Freud, Sigmund. "Creative Writers and Day-Dreaming." The Standard Edition of the Complete Psychological Works of Sigmund Freud, Volume IX (1906-1908): Jensen's 'Gradiva' and Other Works, translated by James Strachey, Hogarth Press, 1959, pp. 141-153.
28. Freud, Sigmund. The Interpretation of Dreams. Translated by James Strachey, Basic Books, 2010.
29. Hobson, J. Allan, and Robert W. McCarley. "The Brain as a Dream State Generator: An Activation-Synthesis Hypothesis of the Dream Process." American Journal of Psychiatry, vol. 134, no. 12, 1977, pp. 1335-1348.
30. Jung, Carl Gustav. "On the Relation of Analytical Psychology to Poetry." The Collected Works of C. G. Jung, Volume 15: The Spirit in Man, Art, and Literature, translated by R. F. C. Hull, Princeton University Press, 1966, pp. 65-83.
31. Jung, Carl Gustav. "Psychology and Literature." The Collected Works of C. G. Jung, Volume 15: The Spirit in Man, Art, and Literature, translated by R. F. C. Hull, Princeton University Press, 1966, pp. 84-105.
32. Spearing, A. C. Medieval Dream-Poetry. Cambridge University Press, 1976.
33. Wilson, Douglas B. The Romantic Dream: Wordsworth and the Poetics of the Unconscious. University of Nebraska Press, 1993.